షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
Happy Work Anniversary. 1st Year
Good for Health
Best for Readers
సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 1 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు
VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



## మార్చి 15 కల్లా బీజేపీకి కొత్త అధ్యక్షుడు

- దక్షిణాదికి బీజేపీ అధ్యక్ష పదవి ఇవ్వడం జరిగితే పలువురి పేర్లు పరిశీలించే అవకాశం
- నూతన సారథి పేరును మార్చి 15వ తేదీలోగా పార్టీ అధిష్ఠానం ప్రకటించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం
- పార్టీ సంస్థాగత ఎన్నికలు 12 రాష్ట్రాల్లో పూర్తికాగా, మరో 6 రాష్ట్రాల్లో పార్టీ విభాగం చీఫ్‌లను ఎన్నుకోవాల్సి ఉంది.
- ఆ ప్రకారం జాతీయ అధ్యక్షుడి ఎన్నిక కోసం మరో 6 రాష్ట్రాల్లో యూనిట్ చీఫ్‌లను ఎన్నుకునేందుకు కసరత్తు


# బెదిరిస్తే బెదరడానికి ఎవరూ లేరు

- కిషన్ రెడ్డి సైంధవ పాత్ర పోషిస్తున్నారు
- బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇద్దరు చీకటి మిత్రులు
- రాష్ట్ర ప్రభుత్వం అడుగుతోన్న ప్రాజెక్ట్‌లకు అనుమతులు ఇస్తేనే కిషన్ రెడ్డి తెలంగాణకు రావాలి
- కేంద్రం ప్రత్యేకంగా తెలంగాణకు ఇచ్చింది ఏమీ లేదు
- కాంగ్రెస్ పార్టీ నిర్మాణం ద్వారా బలమైన పునాదులు వేస్తాం
- రాహుల్ గాంధీని ప్రధాన మంత్రినిచేసే వరకు విశ్రమించవద్దు: రేవంత్ రెడ్డి
- పదవులు రాని వారు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదన్న ముఖ్యమంత్రి
- కష్టపడే వారికి పదవులు తప్పకుండా వస్తాయి
- పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నామన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి బెదిరిస్తే బెదరడానికి ఇక్కడ ఎవరు లేరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కిషన్ రెడ్డి సైందవ పాత్ర పోషిస్తున్నారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇద్దరు చీకటి మిత్రులు అని అభివర్ణించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అడుగుతోన్న ప్రాజెక్ట్‌లకు అనుమతులు ఇస్తేనే తెలంగాణకు రావాలని కిషన్ రెడ్డికి ఆయన సవాల్ విసిరారు. కేంద్రం ప్రత్యేకంగా తెలంగాణకు ఇచ్చింది ఏమీ లేదన్నారు. ఇన్ని సార్లు ముఖ్యమంత్రి వచ్చి అడుగుతోన్నా.. మీ రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు మాత్రం తమను ఎందుకు అడగడం లేదని మోదీ కేబినెట్‌లోని మంత్రులు అంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్మాణం ద్వారా బలమైన - మిగతా 3లో




## మార్చి 15 నుంచి స్పేడెక్స్ ప్రయోగాలు తిరిగి ప్రారంభం

- ఇస్రో ఛీఫ్ నారాయణన్..
- "ప్రస్తుతం ఇంటిగ్రేటెడ్ ఉపగ్రహం దీర్ఘవృత్తాకార కక్ష్యలో ఉంది
- కాబట్టి, ప్రతి రెండు నెలలకు ఒకసారి మాకు ప్రయోగానికి 10-15 రోజులు అనుకూలిస్తాయి ప్రస్తుతం ఉపగ్రహాలను వేరు చేయడానికి, రీడాక్ చేయడానికి 'సిమ్యులేషన్' ప్రయోగాలను నిర్వహిస్తున్నాము.



### శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకోవాలంటూ
# విద్యార్థులకు పిలుపు

- రక్షణ శాఖ చారిత్రాత్మక విజయాల్లో కేంద్రం విశేష పాత్ర పోషిస్తుందని
- సైన్స్ అండ్ టెక్నాలజీలో వచ్చే మార్పుల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి
- యూపీఐ లావాదేవీలలో భారత్ నేడు అగ్రగామిగా ఉంది
- గతేడాది అంటే.. 2024లో భారత్‌లో మాత్రమే రూ. 171 బిలియన్ల లావాదేవీలు జరిగాయి
- కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- దేశ రక్షణ బాధ్యత యువతీయువకులపైన ఉంది: రేవంత్ రెడ్డి




## ముంబై తీరంలో ఘోర ప్రమాదం..

- జాలర్లను రక్షించిన సైన్యం
- జాలర్లతో వెళ్లిన ఓ బోటు మంటల్లో చిక్కుకుంది
- భారత సైన్యం సకాలంలో స్పందించడంతో అందులో ఉన్నవాళ్లంతా ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడ్డారు.

### మన్నె గూడెం సరస్వతి శిశు మందిర్ లో
## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు








షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 28: జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా భీమారం మండలం మన్నె గూడెం గ్రామంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు చేసిన ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. సేవ్ వాటర్, వాటర్ ఫిల్టరేషన్ బెడ్ ప్రాజెక్టు, ఫోటో సింథసిస్ అనేక రకమైన ప్రాజెక్టులు తయారు చేసి పాఠశాల పిల్లలందరికీ ఆ యొక్క ప్రాజెక్టు యొక్క ప్రాముఖ్యతను వివరించారు పిల్లలు చాలా ఆసక్తిగా ప్రాజెక్టులను చూసి వారి అనుభూతుల్ని పంచుకున్నారు. సర్ సివి రామన్ ఎఫెక్ట్ కాంతి పుంజమును కనుగొన్న రోజు కనుక ఈ రోజు జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటారని మనకు సైన్స్ ఎంతో దోహదపడుతుందని, ఈ సైన్స్ ద్వారా మనకు ఎన్నో కొత్త విషయాలు కనుగొంటూ శాస్త్రవేత్తలు మనకు తెలియజేస్తున్నారని మీరు కూడా ప్రతి విషయాన్ని పరిశీలుస్తూ అన్వేషిస్తూ మీ ఆలోచనా శక్తిని పెంచుతూ మీరు కూడా భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలు కావాలని కోరుకుంటున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ దాసరి పరంధాం కరస్పాండెంట్ తోగిటి జగదీశ్వర్ తెలియజేశారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం
# విషాదాంతం!

- టన్నెల్‌లో తప్పిపోయిన 8 మంది కార్మికుల మృతదేహాలను గుర్తింపు
- టీబీఎం మిషన్‌ను దక్షిణ మధ్య రైల్వే నిపుణులు ప్లాస్మా గ్యాస్ కట్టర్స్‌తో కట్టింగ్ చేశారు
- బురద, శిథిలాల తొలగింపు చర్యలు చేపట్టగా ఆ కార్మికుల మృతదేహాలు బయటపడ్డాయి
- దాదాపు మూడు మీటర్ల లోతు మట్టిలో మృతదేహాలను ఉన్నట్లు గుర్తింపు
- జీపీఆర్ టెక్నాలజీ ద్వారా మృతదేహాల గుర్తింపు



నాగర్ కర్నూల్, మహబూబ్‌నగర్

ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం విషాదాంతమైంది. శుక్రవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో తప్పిపోయిన 8 మంది కార్మికుల మృతదేహాలను గుర్తించారు. ఏడో రోజు రెస్క్యూ ఆపరేషన్ లో భాగంగా శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) సొరంగంలో గల్లంతైన కార్మికుల జాడ తెలుసుకోవడానికి చేపట్టారు. . టీబీఎం మిషన్‌ను దక్షిణ మధ్య రైల్వే నిపుణులు ప్లాస్మా గ్యాస్ కట్టర్స్‌తో కట్టింగ్ చేశారు. బురద, శిథిలాల తొలగింపు చర్యలు చేపట్టగా ఆ కార్మికుల మృతదేహాలు బయటపడ్డాయి. ఈరోజు కార్మికుల జాడ కోసం అత్యాధునిక 'గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ - మిగతా 3లో

వెలుగు
శనివారం
1 మార్చి 2025

# ఎండిన వరి పంట చేలల్లో బిఆర్ఎస్ నేతలు





- నీరు లేని పంటల పరిశీలన
- రైతుల పంటలకు సాగు నీరు విడుదల చేసే వరకు ఉద్య మిస్తాం
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 28** సాగు నీరు అందక వరి పంటలు ఎండు తున్న పరిస్థితి తో ఆందోళన చెందుతున్న రైతులకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బాసటగా ఎండిన పంట పొలాలకు దండుగా కదిలారు నీరు లేని పంట పొలాలను చూసి రైతులకు ధైర్యం చెప్పారు. మండలం లోని గొల్లపల్లి దేవుని గుట్ట లోని పలు వరి పంటలను బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆధ్వర్యంలో పరిశీలించారు. మల్కపేట రిజర్వాయర్ 9 వ ప్యాకేజి కాల్వ ద్వారా రైతుల పంటలకు సాగు నీరు విడుదల చేయాలని తోట ఆగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాగు నీటి పరివాహక ప్రాంతంలోని రైతులకు కాలువ ద్వారా నీరు అందే వరకు రైతులకు అండగా నిలిచి ఉద్యమిస్తామన్నారు. రైతుల పంటలు నీరు అందక ఎండిపోవడంతో పశువులకు పశు గ్రాసం అవుతుందని భూగర్భ జలాలు లేక బోరు బావుల్లో నీరు రాని పరిస్థితి ఏర్పడిందని వెంటనే మిడ్ మానేరు నీటినీ మల్కపేట రిజర్వాయర్ ద్వారా పంపింగ్ చేసి రైతుల పంట పొలాలకు సాగు నీరు ఆందించి వారిని ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎండిన పంటల సందర్శనలో మాజీ జడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు, పీఏసీ ఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ అందే సుభాష్ కొండ రమేష్ గౌడ్ నాయకులు నమిలి కొండ శ్రీనివాస్, గూగులోత్ పెంటయ్య, అజ్మీరా రాజు నాయక్, అజ్మీరా తిరుపతి నాయక్, భూక్యా ప్రభు, ధరావత్ కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను తక్షణమే అమలు చేయాలి -ఎంసిపిఐ (యు)

**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 28:** ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను తక్షణమే అమలు చేయాలని కోరుతూ ఎంసిపి యు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ కు వినతి పత్రం అందజేశారు . అనంతరం ఎంసీపీ ఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ కార్య వర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్, పల్లె మురళి మాట్లాడుతూ గత పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలను నిర్బంధ విధానాలతో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను హరించి ప్రశ్నించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే స్వేచ్ఛ వాతావరణం లేకుండా చేసిన బిఆర్ఎస్ పార్టీని రాష్ట్ర ప్రజలు ఓడించి ఉన్న ఆశలతో మీకు ఓటు వేసి అధికారంలోకి తెచ్చారని అందుకోసం ప్రజలు చేసిన త్యాగం కేసిఆర్ రాష్ట్ర ఖజానాను దివాలా తీయించి మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని మీకు అనేక సభల్లో చెబుతూనే దివాలా తీసిన రాష్ట్ర బడ్జెట్ ను దృష్టిలో పెట్టుకోకుండా ప్రజలకు అరచేతుల వైకుంఠం చూపించి ఆరు గ్యారెంటీ లతో పాటు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి టిఆర్ఎస్ అప్పులు పై చేస్తున్న ప్రచారం కన్నా చేసిన ఎన్నికల ఆరు గ్యారెంటీ ల అమలుపై దృష్టి పెట్టడంలో వైఫల్యం చెందారని ఈ అవకాశం కోసం కాచుకొని ఉన్న ఫాసిస్ట్ బిజెపి నియంతృత్వ అవినీతి బిఆర్ఎస్ లు తిరిగి ప్రజలను మోసం చేయడానికి చేస్తున్న ప్రచారానికి మీ పాలన వైఫల్యమైన కారణ అవుతున్నది ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను తక్షణమే అమలు చేయాలని వీటి అమలుకు కావలసిన నిధులను ఈ బడ్జెట్ సమావేశాల్లో కేటాయించాలని హామీల అమలకు కావలసిన నిధుల సేకరణకు 100 కోట్ల ఆస్తి పైబడి ఉన్న వారందరికీ ప్రజా సంక్షేమ టాక్స్ ను అమలు చేయాలి. బడ్జెట్ లో విద్య, వైద్య, మహిళ, యువజన సంక్షేమ రంగాలకు 40 శాతం నిధులు కేటాయించాలని గత ప్రభుత్వాలు ఇచ్చిన అసైన్డ్ భూములలో ఉన్న పేద ప్రజలకు చట్టబద్ధత కల్పించి పట్టాలు ఇవ్వాలని వారందరికీ ప్రభుత్వ పథకాలన్నీ వర్తింపజేయాలని ప్రభుత్వ భూములను చట్టంలో ఉన్న లొసుగులు ఆసరాగా చేసుకుని రెవెన్యూ అధికారులతో కలిసి అక్రమంగా చేసుకున్న పట్టాలను రద్దుచేసి పేద ప్రజలకు పంపిణీ చేయాలని ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం మంజూరు చేయాలని జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను 6 నెలల్లో పూర్తి చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 4000 రూపాయల నిరుద్యోగ భృతి ఇవ్వాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ మైనార్టీ అగ్రవర్ణ పేద ప్రజల జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించి ఎన్నికలు నిర్వహించాలని శాసనసభ చట్ట సభల్లో బీసీలకు బిసి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించే తీర్మానం ఆమోదించి కేంద్ర ప్రభుత్వంపై విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానించాలని రానున్న బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలని ప్రైవేట్ విద్యా రంగాన్ని రద్దు చేయుటకు చర్యలు తీసుకోవాలని కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై రాష్ట్ర వ్యాప్తంగా ఒత్తిడి పెంచే విధంగా ప్రభుత్వం కార్యాచరణ ప్రకటించి ఢిల్లీకి అఖిలపక్ష పార్టీల బృందాన్ని తీసుకు పోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీ ఐ (యు)గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు తాంద్ర కళావతి, ఏఐఎఫ్డి డబ్ల్యు హైదరాబాద్ అధ్యక్షురాలు వి. అనిత కమిటీ సభ్యులు బి విమల, మియాపూర్ డివిజన్ నాయకులు జి శివాని, యం డి సుల్తానా బేగం, అమీనా బేగం ఇందిరా, డి లక్ష్మి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## మల్లాపూర్ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

లయన్స్ క్లబ్ మాజీ రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్




**షణ్ముఖ వెలుగు న్యూస్ మల్లాపూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 28:**లయన్స్ క్లబ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ మాజీ రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక లయన్స్ క్లబ్ సభ్యులతో కలిసి ఉచిత కంటి వైద్య శిబిరం కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి మూడవ తేదీన మండల కేంద్రంలోని శ్రీ వాసవి మాత ఆలయంలో మల్లాపూర్ లయన్స్ క్లబ్, రేకుర్తి కంటి దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, ఈ శిబిరాన్ని మండల వ్యాప్తంగా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుతారి రాజేందర్, కోశాధికారి మార్గం రాజేశ్వర్, మాజీ అధ్యక్షులు రుద్ర రాంప్రసాద్, కనుక సంజీవ్, ఏఎంసీ డైరెక్టర్ నూతి పల్లి రాజం, తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో సంస్కారం తోడైతే నే విజయం వరిస్తుంది డా: బుర్ర మధుసూదన్ రెడ్డి




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి ఫిబ్రవరి 28:** చదువుతో పాటు సంస్కారం, విద్యతో పాటు వినయం తోడైతే నే ఎంచుకున్న లక్ష్యాలు నెరవేరుతాయని విశ్రాంత ప్రిన్సిపాల్, రచయిత, కాలమిస్ట్ బుర్రా మధుసూధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మెట్ పల్లి తెలంగాణ మైనారిటీ పాఠశాల,మరియు జూనియర్ కళాశాల ముఖ్య అతిథిగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైన్స్ రంగంలో పరిశోధనలు చేసే స్థాయికి చేరుకోవడమే లక్ష్యంగా కృషి చేయాలని, శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలని కోరారు. పరీక్షలు దగ్గర పడుతున్న కొద్దీ విద్యార్థుల్లో మానసిక ఆందోళన పెరిగిందని, భయం వీడితేనే సత్ఫలితాలు అందుతాయని తెలిపారు. సైన్స్, టెక్నాలజీ, ఇంగ్లీష్, మ్యాథ్స్ రంగాల్లో నిష్ణాతులైన యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సూచించారు. ప్రతి పరీక్షలో కొంత ఎక్కువ మార్కులను సాధిస్తూ తమ రికార్డును తానే బ్రేక్ చేస్తూ ఎదగాలని అన్నారు. ఇంటర్ లో 900 మార్కులు, 10వ తరగతిలో 9.0 గ్రేడ్ దాటిన విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం, విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందిస్తామని ప్రకటించారు. శంకర ప్రసాద్ ? రెడ్డి మాట్లాడుతూ గురువుల బోధనలు నమ్మిన వారందరూ తమ తమ జీవితాల్లో అద్భుతాలను సాధించారని అన్నారు. మనిషిగా మానవత్వాన్ని పెంపొందించుకోవాలని సలహా ఇచ్చారు. సభాధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ కనకం తిరుపతి తమ కళాశాల విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధిస్తున్నారని సంతోషం వ్యక్తం చేసారు. మెట్ పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు వేణుగోపాల్ లు పాల్గొని మాట్లాడారు. రాజరాజేశ్వర లయన్స్ క్లబ్ సౌజన్యంతో పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు వంద మందికి పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు, పెన్సిల్స్, స్కేల్స్ ఉచితంగా వితరణ చేసారు.

## ఘనంగా పోలేరమ్మ ఆలయం లో హెూమ కార్యక్రమం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి ఫిబ్రవరి 28:** మెట్ పల్లి విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వార్షిక శివరాత్రి కళ్యాణం అనంతరం గురువారం రాత్రి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం శ్రీ వీర బ్రహ్మం ఆలయం వద్ద నుండి పోలేరమ్మ ఆలయం వరకు బోనాలతో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం పోలేరమ్మ ఆలయంలో హెూమ యాగాలు చేశారు తీర్థ ప్రసాదల అనంతరం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ దురిశెట్టి నటరాజ్, ఇందూరి గిరిధర్, వంగల మహేష్, కోటగిరి తిరుమల చారి శ్రీ రామోజు ప్రవీణ్ గాలి పెల్లి నాగరాజు, తుమ్మనపల్లి రాంప్రసాద్, స్వర్ణ కార సంఘం రాష్ట్ర నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి మురళి, నాంపల్లి మారుతి, ఇల్లెందుల శ్రీధర్, వంగల మహేందర్, ఏలేశ్వరం నరసయ్య, తునికి ఆనంద్ భూమేశ్వర్ ,శేఖర్ ఆకోజి శ్రీధర్ ,కదార్ల హరికృష్ణ, కోటగిరి దశరథం దోనోజీ వెంకటేష్ స్వర్ణ కార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నిఖిల్ భరత్ కాన్వెంట్ హైస్కూల్ లో నేషనల్ సైన్స్ డే కార్యక్రమం






**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి ఫిబ్రవరి 28:** విద్యార్థులు భవిష్యత్తు తరాలకు చెందిన శాస్త్రవేత్తలు గా ఎదగడానికి సైన్స్ ఫెయిర్ లు ఎంతగానో దోహద పడతాయని నిత్య సాయి చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు, బీజేపీ సీనియర్ నేత ప్రముఖ వైద్యులు చిట్నేని రఘు పేర్కొన్నారు. మెట్ పల్లి పట్టణంలోని నిఖిల్ భరత్ కాన్వెంట్ హైస్కూల్ లో శుక్రవారం నేషనల్ సైన్స్ డే సందర్భంగా పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్స్ పో కార్యక్రమానికి ఆయన విశిష్ట అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు రూపొందించిన పలు సైన్స్ ప్రదర్శనలను తిలకించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ విధమైన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించడం అనేది చాలా గొప్ప విషయం అన్నారు. ఇందులో దాదాపు 1000 కి పైగా ప్రాజెక్టులు నిర్వహించడం అదే విధంగా నిఖిల్ భరత్ కాన్వెంట్ హైస్కూల్ యాజమాన్యం 25 సంవత్సరాలుగా ఇక్కడి విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన ను అందిస్తున్నారన్నారు. ఇక్కడ చదువుకున్న వారిలో సుమారుగా 85 మంది విద్యార్థులు వైద్య వృత్తిలో, వంద మంది విద్యార్థులు ఇంజనీర్లు గా సేవలు అందిస్తూ ఉండడం అభినందనీయమన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ లో కూడా ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఎంపికవడం చాలా గొప్ప విషయమని అంతే కాకుండా అమెరికా, లండన్, జర్మనీ లాంటి దేశాల్లో సైతం ఇక్కడి విద్యార్థులు వివిధ విభాగాల్లో పనిచేస్తుండడం పాఠశాల నిర్వాహకులను నిత్య సాయి చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ చిట్నేని రఘు ఘనంగా శాలువా కప్పి సత్కరించారు.

కాగా ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన నిత్య సాయి చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ చిట్నేని రఘును పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, పాఠశాల వ్యవస్థాపకులు, మండల విద్యాధికారి మేకల చంద్ర శేఖర్, ప్రధానోపాధ్యాయులు వీ.బీ మహర్షి, మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, న్యాయవాది ఆకుల ప్రవీణ్, నాయకులు జియా ఉల్ హక్, మార్గం హనుమాండ్లు, అంగడి పురుషోత్తం, బర్ల రమేష్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## భీమారం మండల కేంద్రంలో ఘనంగా భీమేశ్వర స్వామి జాతర కళ్యాణం



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 28:** జగిత్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలోని పురాతన స్వయంభు గా వెలిసిన శ్రీ భీమేశ్వర స్వామి జాతర కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా శివరాత్రి రోజున ప్రారంభమై మూడు రోజులపాటు సాగే కళ్యాణం అర్చకులు, నంబి గోపాలకృష్ణ శర్మ, అశోక్,శర్మ, వినయ్ శర్మ ఆధ్వర్యంలో వైభోగం కన్నుల పండుగగా నిర్వహించారు గ్రామస్థులు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ని దర్శించుకుని అన్న ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శనిగారపు స్వామి వైస్ చైర్మన్ నల్ల గణేష్ , కోశాధికారి ఐలేటి సతీష్ రెడ్డి కార్యవర్గ సభ్యులు రఘు ఉప సర్పంచ్ బస్వరాజుల రాజ్, బక్కూరి నరేష్, ద్యావనపెల్లి, సుధీర్,రాకేష్,సంజీవ్, ప్రశాంత్,ప్రకాష్, స్వామి రెడ్డి, అర్చకులు నంబి గోపాలకృష్ణ శర్మ ,అశోక్,శర్మ , వినయ్ శర్మ, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు స్వచ్ఛంద సేవా సభ్యులు పాల్గొన్నారు..

# యూరియా అందుబాటులో ఉంది

ఏ ఈ ఒ సంగీత

**మంచిర్యాల :జన్నారం మీ వార్త ఫిబ్రవరి 28:** జన్నారం మండలంలోని అన్ని గ్రామాల రైతులకు అవసరమైన జనని టాలెంట్ టెస్టు ప్రతిభావంతులకు కలెక్టర్ అభినందనలు

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శనలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొనగా ఈ సందర్భంగా జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్-2025 పరీక్ష ఫలితాలను కలెక్టర్ శుక్రవారం విడుదల చేశారు. ఈ టాలెంట్ టెస్ట్ లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు సాధించిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. ప్రథమ అలుగల ఆర్యన్ ద్వితీయ పిన్నింటి రాంచరణ్ రెడ్డి తృతీయ చిట్టొజు సాయి ప్రసన్న లు బహుమతులు అందుకున్నారు. విద్యార్థుల మేధస్సు ప్రతిభను వెలికితిసే ప్రయత్నంలో భాగంగా అహర్నిశలు ప్రయత్నం చేస్తున్న టాలెంట్ టెస్ట్ నిర్వాహక బృందాన్ని జిల్లా కలెక్టర్ ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో ...కొంతావత్ కమలాకర్ మైదం భాస్కర్ ఆలేటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. యూరియ అందుబాటులో ఉందని. మండల వ్యవసాయ అధికారి సంగీత ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు అవసరమైన యూరియ బస్టాలు తెప్పించామని చెప్పారు. పోనకల్ చింతగూడ పిఏసిఎస్ గ్రోమోర్ తదితర కేంద్రాల్లో కావలసిన యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని. రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు.




# అక్రమనిర్మాణాలకు దుండిగల్ మున్సిపాలిటీ అడ్డా






- దుండిగల్ మున్సిపల్ పరిధిలో పదుల సంఖ్యలో నిర్మాణాలు
- కాసులు కురిపిస్తున్న అక్రమ నిర్మాణాలు..
- మున్సిపల్ అధికారులకు వచ్చే జీతం కంటే.. అక్రమ సంపాదనే అధికం
- అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ అందినకాడికి దండుకుంటున్న వైనం..
- వార్తా కథనాలు, ఫిర్యాదు లకు స్పందించని తీరు.

కళ్ళుండి కబోదుల్లా నటిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 28:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గ దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ సింహపురి కాలనీ అక్రమ నిర్మాణాలకు అడ్డగా మారింది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇక్కడ అడుగడుగున అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తాయి. అందుకు ఇక్కడి అవినీతి టౌన్ ప్లానింగ్ అధికారులే కారణం అంటున్నారు స్థానిక ప్రజలు, అందులో భాగంగా అక్రమ భవన నిర్మాణదారులతో స్థానిక పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ములాఖాత్ అయి మాకెంత ఇస్తావ్ ..? నువ్వు ఎంత కట్టుకుంటావ్...? అనే దానికి ఈ కట్టడాలు నిదర్శనం అని గుసగుసలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణదారులు ఇచ్చే అవినీతి సొమ్ముకు ఆశపడి అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోషిస్తున్నారని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక్కడి కొంతమంది అవినీతి టౌన్ ప్లానింగ్ అధికారులకు వచ్చే జీతం కంటే అక్రమ సంపాదనే అధికం అంటున్నారు సామాజిక వేత్తలు దానికి నిలువెత్తు నిదర్శనమే దుండిగల్ సింహపురి కాలనీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది అని అనుకుంటున్నారు. అధికారుల పై ప్రతిరోజు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందుతున్నా, పలు వార్తా పత్రికల్లో, వార్తా కథనాలు వెలువడుతున్నా, టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు చేపట్టకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. దుండిగల్ మున్సిపల్ పరిధిలో ఎటు చూసినా భారీ అక్రమ బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు, షెడ్ లు, పేదవాడు కట్టాలి అంటే సవాలక్ష ఆంక్షలు పరిమిషన్లు చెప్పులు అరిగేలా తిరిగాలి. ఇకనైనా అధికారుల తీరు మార్చుకొని ఆక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఫిబ్రవరి 28:** నెహ్రూ యువ కేంద్ర యాదాద్రి భువనగిరి సౌజన్యంతో ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఎవరెస్టు హైస్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సైన్స్ సమ్మేళనంలో రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘం ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు ముఖ్య అతిథిగా హాజరై శాస్త్రవేత్త సివి రామన్ గొప్పతనాన్ని కొనియాడారు. నేడు అభివృద్ధి చెందుతున్న సైన్స్ గురించి మూఢనమ్మకాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎవరెస్ట్ పాఠశాల కరస్పాండెంట్ ఎం విజయ్ కుమార్ సైన్స్ ఉపాధ్యాయులు సత్యనారాయణ ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య ప్రధానోపాధ్యాయురాలు అనిత భాయ్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండో నేపాల్ క్రికెట్ ఛాంపియన్ షిప్ లో కప్ గెలిచిన జేఎంజే విద్యార్థులు




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఫిబ్రవరి 28:** ఫిబ్రవరి 17, 18 తేదీల్లో జరిగిన ఇండో నేపాల్ టి-10 క్రికెట్ ఛాంపియన్ షిప్ లో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని జేఎంజే ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పి చంద్ర తేజ్ వి ప్రేమ్ తేజ్ ఎం సంతోష్ లు ఇండియా తరుపున ఆడి ఇండో నేపాల్ పై ఘన విజయం సాధించి కప్ తో పాటు గోల్డ్ మెడల్ సాధించారు. అలాగే బాలికలు వికారాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో జెఎంజె పాఠశాల విద్యార్థినులు ఏ వేద సంహిత తహసీన కే అనూష లు పాల్గొని విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ జయ భార్గవి అభినందనలు తెలిపి కప్ మెడల్స్ సర్టిఫికెట్ల ను ప్రదానం చేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు మిత్రులు శ్రేయోభిలాషులు బంధువులు పుర ప్రముఖులు అభినందనలు తెలియజేశారు

## కరెంట్ షాక్ తగిలి వ్యక్తి మృతి



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 28:** సుభాష్ నగర్ లో గల మయూరి అసోసియేషన్ ప్రింటింగ్ కంపెనీలో ఉదయం 09:30 గం లకు కంపనీ లో కటింగ్ మిషన్ ఆపరేటర్ గా పని చేస్తున్న బండి కరుణ కుమార్(41) తన పనిలో భాగంగా పేపర్ ఫోల్డింగ్ మెషిన్ ను ఆన్ చేయడానికి పవర్ పానెల్ దగ్గరకు వెళ్ళి పవర్ బటన్ ను ఆన్ చేస్తున్న సమయంలో కరెంట్ షాక్ తగిలి అక్కడిక్కడే కింద పడగా, అతనితో పని చేస్తున్న తోటి కార్మికులు దానిని గమనించి వెంటనే చికిత్స నిమిత్తం షాపూర్ లోని రామ్ రాజ్ హాస్పిటల్ కి తరలించారు. అతనిని చూసిన డాక్టర్ అప్పటికే చనిపోయినట్టు నిర్ధారించారు. మృతుడి తల్లి తండ్రులు చనిపోయారు మరియు అతడి భార్య కుటుంబ గొడవల కారణంగా అతనికి దూరంగా ఉంటుంది. కనుక ఈ విషయం పై పోలీస్ వారికి మృతుడి తమ్ముడు అయిన తరుణ్ కుమార్ పిర్యాదు ఇవ్వగా, పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవ వేడుకలు




**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి ఫిబ్రవరి 28:** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ జయ కృష్ణన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రకాల విజ్ఞాన శాస్త్ర ప్రయోగాలను చేసి వాటి గురించి వివరించడం జరిగిందని,సర్ సివి రామన్ విజ్ఞాన శాస్త్రంలో భారతదేశానికి గొప్ప పేరు తీసుకురావడానికి కీలక పాత్ర పోషించారని తెలిపారు. విద్యార్థులతో నిర్వహించిన మినీ సైన్స్ ఫెయిర్ చూపరులను బాగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్,ఉపాధ్యాయురాలు ప్రభావతి,బీనా కృష్ణన్, యాదమ్మ,సేచినా,పుష్ప లత,అశ్విని విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే శ్రీరంగాపురం మండల పరిధిలోని తాటిపాముల యుపిఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు శ్రీనివాసులు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మట్టితో సివి రామన్ బొమ్మను అద్భుతంగా తయారు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య మాట్లాడుతూ సివి రామన్ భారతదేశ విజ్ఞాన శాస్త్రానికి అందించిన అమూల్యమైన సేవలు భారతదేశానికి గర్వకారణమని తెలిపారు.

# ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలి




**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి ఫిబ్రవరి 28:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఫిబ్రవరి 24 నుండి మార్చి 1 వ తేది వరకు దేశవ్యాప్తంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ ఉమెన్స్ ప్రాస్పారిటి (ఆర్థిక అక్షరాస్యత మహిళల ఆర్థిక సమృద్ధి) అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో శుక్రవారం రోజున ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల గోడ ప్రతిని సీఎఫ్ ఎల్ కౌన్సిలర్ లతో కలిసి రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థిని లతో సీఎఫ్ ఎల్ కౌన్సిలర్ నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకుని ఆర్థిక క్రమ శిక్షణ పాటిస్తూ ఆర్థిక వృద్ధి సాధించాలని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చిన ఫోన్ లకు ఎవరూ స్పందించ వద్దని, తమ వ్యక్తిగత, బ్యాంక్ ఖాతాల వివరాలు, ఏటిఎం కార్డు, పిన్,ఓటిపి నంబర్లు ఎవరితో కూడా చెప్పవద్దని అన్నారు, బ్యాంకు ఖాతా పొదుపు ఆవశ్యకత, సైబర్ నేరాలు, పీఎం ఎస్ బి వై,పీఎం జేజే బి వై,ఏపివై ల గురించి అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమం లో సీఎఫ్ ఎల్ కౌన్సిలర్లు నాగేంద్ర ప్రసాద్, నవీన్, మహేష్, రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న పిఆర్టియు తెలంగాణ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 28:** మహాదేవ్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ బాలుర పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు పూజారి సుదయ్య ఉద్యోగ విరమణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పిఆర్టియు తెలంగాణ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి రాచర్ల శ్రీనివాస్ పసుల శంకర్ నేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదయ్య ఉపాధ్యాయుడు తన సుదీర్ఘ ఉపాధ్యాయ సేవా కాలంలో తాను చేసిన సేవా దృక్పథాన్ని మరియు ఆయన క్రమశిక్షణ విధానాన్ని విద్యార్థిని విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండం రాజిరెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మహాదేవ్ పూర్ మండల పిఆర్టియు తెలంగాణ అధ్యక్ష కార్యదర్శులు ఎల్కటి శరత్ కురసం అనిల్, తిరుపతి రాజకుమార్ సునీత రామ్మూర్తి, రషీదా బేగం సరావత్ సుల్తానా గౌరవేణి మల్లేశం అన్వర్ ఆలీ తదితరులు పాల్గొన్నారు

## చిలుకా నగర్ టైలర్స్ డే వేడుకల్లో పాల్గొన్న స్థానిక నాయకుడు దూదేకుల మౌలాలి



**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి ఫిబ్రవరి 28 :**చిలుకా నగర్ చౌరస్తాలో టైలర్స్ డే వేడుకలు టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిద్దయ్య, ప్రధాన కార్యదర్శి బాలరాజు, కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి రాము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక చిలుకా నగర్ నాయకుడు దూదేకుల మౌలాలి పాల్గొని టైలర్స్ తో పాటు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మౌలాలి మాట్లాడుతూ సామాన్యుడు మొదలుకొని అత్యున్నత స్థానం అలంకరించే వారి వరకు దర్జీ వృత్తిదారుల తో సంబంధాలు ముడిపడి ఉంటాయని తెలిపారు. రెడీ మేడ్ వస్త్ర రంగం వల్ల టైలర్ లు వెనకబడి పోయారని, ప్రభుత్వం టైలర్ షాపులకు విద్యుత్ చార్జీల నుంచి మినహాయింపు కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు టైలర్లకు వర్తింపజేయాలని కోరారు.

## సీఎం సభను విజయవంతం చేద్దాం

- కావలి గోవిందునాయుడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 28:** ఈ నెల 2 న వనపర్తి కి సీఎం రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న పెబ్బేరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కావలి గోవిందు నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. వనపర్తి పట్టణ కేంద్రంలో 500 కోట్ల రూపాయలతో లోన్ మేళా,జాబ్ మేళా స్కిల్ డెవలప్ మెంట్ మేళా లకు బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కావలి గోవిందు నాయుడు కోరారు.

## పెబ్బేరు మాస్టర్ మైండ్ హై స్కూల్ లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 28:** జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు పెబ్బేరు పట్టణంలోని మాస్టర్ మైండ్ హైస్కూల్ లో శనివారం ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యార్థులు స్వీయ ఆలోచనా ప్రతిభ తో విజ్ఞాన పరమైన సైన్స్, గణితావిష్కరణలను ప్రదర్శించారు. తరగతుల వారిగా పాఠశాల ఆవరణలో సైన్స్ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో చిన్నారులు తయారు చేసిన ప్రాజెక్టు లు ప్రదర్శించారు.జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు మరియు ఫుడ్ ఫెస్టివల్ ను పెబ్బేరు లోని మాస్టర్ మైండ్స్ హైస్కూల్ ప్రాంగణంలో వనపర్తి ఆర్డిఓ డి.సుబ్రహ్మణ్యం, ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో న్యూఢిల్లీలోని లోటస్ టెంపుల్ నమూనా ,బ్రెయిన్ పనితీరు, రోబో పనితీరు, హైడ్రాలిక్ మిషన్ డ్రిప్ ఇరిగేషన్ సౌర మండల నమూనా, భౌతిక, రసాయన, జీవ ,సాంఘిక , గణిత శాస్త్ర ప్రయోగశాలలు తెలుగు, హిందీ ,ఇంగ్లీష్ క్లబ్బులు నిర్వహణ మరియు 100 కు పైగా రకరకాల సైన్స్ వర్కింగ్ మోడల్ మరియు డెమో మోడల్ ప్రయోగాలను వచ్చిన విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రుల ను,ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇట్టి కార్యక్రమంలో ఫుడ్ ఫెస్టివల్ లో విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన రకరకాల వంటకాల రుచులను ఆస్వాదించారు. ఇట్టి కార్యక్రమంలో సరోజినీ హాస్పిటల్ ఎం.డి ఈ.భరత్ కుమార్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని బుచ్చా రెడ్డి,పాఠశాల కరస్పాండెంట్ లావణ్య, మరియు డైరెక్టర్ రంగారెడ్డి,పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కోరుట్ల లో యువకుల వీరంగం పట్టపగలే కత్తులు కర్రలతో దాడులు



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి ఫిబ్రవరి 28:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో మధ్యాహ్నం బార్బర్ షాపు యజమానులు తమ దుకాణానికి ఎదురుగా పానీ పూరి బండి అడ్డుపెట్టి వ్యాపారం నిర్వహిస్తున్నాడని ప్రశ్నించడంతో ఇదే విషయంలో వారిద్దరి మధ్య వాదన గొడవకు దారి తీసింది గొడవ పెరిగి కత్తులు రాళ్లతో దాడి చేసుకొనేంతవరకు వెళ్ళింది ఒక్కసారిగా ఘర్షణ పెద్దది కావడంతో భయబ్రాంతులకు గురైన స్థానిక ప్రజలు అసలేం జరుగుతుందో తెలియక అక్కడి నుండి పరుగులు తీశారు, సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తులను హుటాహుటిన జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, గొడవలో బార్బర్ షాప్ యజమానులకు ఇద్దరికి గాయాలు అయ్యాయి, మరియు ఈ గొడవలో ఒక ద్విచక్ర వాహనం కూడ దగ్ధమైంది

## చెక్ బౌన్స్ కేసులో ఒకరికి ఆరు నెలల జైలు శిక్ష

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 28:** ఎల్లారెడ్డి పేట నివాసి రాగుల బాల్ రెడ్డి అనే వ్యక్తికి సిరిసిల్ల కోర్టు ఒకటవ అదనపు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి కె. సృజన చెక్ బౌన్స్ కేసులో ఆరు నెలల జైలు శిక్ష , ఐదు లక్షల రూపాయలు ఫిర్యాది దారుడు నంది కిషన్ కు చెల్లించాలని తీర్పు ఇచ్చారు. వివరాల్లోకి వెళితే ఎల్లారెడ్డి పేటకు చెందిన నంది కిషన్ రాగుల బాల్ రెడ్డి ఇరువురు స్నేహితులు రాగుల బాల్ రెడ్డి తన అవసర నిమిత్తం నంది కిషన్ వద్ద ఐదు లక్షల రూపాయలు తీసుకున్నారు . అందుకు నెం.901556 మరియు 901557 లు లతో చెక్కు వ్రాసి ఇచ్చాడు. అట్టి చెక్కులను బ్యాంకులో నంది కిషన్ జమ చేయగా రాగుల బాల్ రెడ్డి బ్యాంక్ అకౌంటు లో సరియగు నగదు లేనందున అట్టి చెక్కులు బౌన్స్ అయ్యాయి. దీనిపై న్యాయవాది ద్వారా నంది కిషన్ రాగుల బాల్ రెడ్డి కి లీగల్ నోటీసు పంపాడు. రాగుల బాల్ రెడ్డి న్యాయవాది ఇచ్చిన లీగల్ నోటీసుకు స్పందించినందుకు నంది కిషన్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ కేసు పూర్తి స్థాయిలో విచారణ జరిపిన కోర్టు ఇరు వైపులా సాక్ష్యాధారాలు పరిశీలించి, వాదోపవాదాల అనంతరం న్యాయమూర్తి నిందుతుడు రాగుల బాల్ రెడ్డి నేరం చేసినట్లు నిరూపణ కావడంతో రాగుల బాల్ రెడ్డి కి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ ఐదు లక్షల రూపాయలు ఫిర్యాది దారుడు అయిన నంది కిషన్ కు చెల్లించాలని తీర్పునిచ్చారు.

## డబ్బా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పెన్నులు పరీక్ష ప్యాడులు పంపిణీ



**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం మండలం ప్రతినిధి ఫిబ్రవరి 28:** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలం డబ్బా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డబ్బా గ్రామ యువకులు కోటి శ్రీనివాస్ డబ్బా గ్రామ పిల్లల కోసం సేవా భావం తో ఉచితంగా పెన్నులు, పరీక్ష ప్యాడులు అందజేశారు. వీరి మిత్ర బృందం పొట్టి నవీన్ సమ్మెట నితీష్ పాల్గొన్న ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తనుగుల రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి లింగంపల్లి లక్ష్మి ఉపాధ్యాయులు మండలోజు అశోక్ అల్ల కట్టు సత్యనారాయణ చిలుముల రాజేష్ , ఆడెపు నరేష్,అల్లాడి హరి ప్రసాద్ బొల్లు శంకర్ వేముల నర్సయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పెబ్బేరుకు 30 పడగల దవాఖాన

**జీవో కాపీ విడుదల చేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

**హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు**



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 28:** వనపర్తి నియోజకవర్గ పెబ్బేరు మండల కేంద్రానికి 30 పడగల ఆసుపత్రి మంజూరు అయినట్టు జీవో కాపీని శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు మార్కెట్ యార్డు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పెబ్బేరు పట్టణానికి 30 పడకల ఆసుపత్రి మంజూరు చేసినందుకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు చేశారు. జాతీయ రహదారిపై తరచుగా రోడ్డు ప్రమాదాలు అవుతుండటం వల్ల పెబ్బేరు లో 30 పడకల ఆసుపత్రి అవసరమని తూడి మేఘా రెడ్డి మంజూరు చేయడం జరిగిందని,14 నెలల నుంచి పెబ్బేరు మండలానికి నిధులలో ప్రత్యేకమైన పెద్దపీట వేయడం జరుగుతుందని,పెబ్బేరు మండలం పై ప్రత్యేక దృష్టి సారించి పెబ్బేరు మండలానికి 30 పడకల ఆసుపత్రి మంజూరు చేసిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ్మ ,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి కి ప్రత్యేక చొరవ తీసుకొని ఆసుపత్రి మంజూరుకు కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి కి మండల కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి,రంగాపురం రాంచంద్రారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్,బూరమోని రాములు యాదవ్,యుగేందర్ రెడ్డి,మాజీ డైరెక్టర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ హెూలీ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి: సీఐ గోవిందరెడ్డి






**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి ఫిబ్రవరి 28:** రాచకొండ కమిషనరేట్, మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏరియాల్లో రాబోయే రంజాన్ హెూలీ పండుగలను పురస్కరించుకొని పోలీసు స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్లో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మేడిపల్లి ఇన్ స్పెక్టర్ గోవిందరెడ్డి మాట్లాడుతూ ప్రశాంత, శాంతియుత వాతావరణంలో రంజాన్ మాసాన్ని నిర్వహించుకోవాలని, సంస్కృతి సాంప్రదాయాలు పరిడవిల్లేలా, కులమత బేధాలు లేకుండా మత సామరస్యం పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు,గొడవలు జరగకుండా పోలీసు వారికి ముందస్తు సమాచారం అందించాలని, రాత్రిపూట బిజినెస్ చేసేవారు నియమ నిబంధనలను పాటించాలని పోలీసు వారికి సహకరించాలని, ప్రార్థనలు చేసే ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మొత్తం మసీదు ఏరియా సీసీ కెమెరా నిఘా నీడలో ఉండాలని, ఎవరైనా మత విద్వేషాలు రెచ్చగొట్టే, ఇబ్బందులు కలిగించే సమస్యలు సృష్టించే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పోలీసు వారు మీకు 24 గంటలు అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా హాజరైన ముస్లిం మత పెద్దలు, మసీద్ కమిటీలు, ఆర్గనైజర్ లు, కాలనీ కార్పొరేటర్ లు, ప్రెసిడెంట్, ఇతర ప్రముఖులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి క్రైమ్ ఇన్ స్పెక్టర్ బాలస్వామి, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ బిజెపి కార్యకర్తలను పరామర్శించిన జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి





**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 28:** ఎల్లారెడ్డి పేట మండలంలోని గొల్లపల్లి,నారాయణ పూర్ గ్రామాల్లో వివిధ ప్రమాదాల్లో గాయపడ్డ బిజెపి కార్యకర్తలను జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడు రెడ్డ బోయిన గోపి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ గొల్లపల్లి కి చెందిన దాసరి శ్రీకాంత్ బైక్ పై నుండి క్రింద పడి తలకు తీవ్రంగా గాయాలు కాగా నారాయణపురం గ్రామంలో శెట్టి పల్లి కిష్టయ్య ప్రమాదవశాత్తు బైక్ పై నుండి పడటంతో చేతికి గాయాలు కాగా విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గోపి వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించి ఇరువురికి మనో ధైర్యాన్ని ఇచ్చి అన్ని రకాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు .ఈ పరామర్శ లో మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతి రెడ్డి బిజెవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి, చందుపట్ల లక్ష్మారెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు బొమ్మడి స్వామి, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉడుగుల యాదగిరి, తంగళ్ళ పల్లి ఎస్సీ మోర్చా అధ్యక్షులు వంశీ, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మానక కుమార్, మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు పిట్ల శ్రీశైలం, మండల ఉపాధ్యక్షులు దాసరి గణేష్, సోషల్ మీడియా కన్వీనర్ శాగ లక్ష్మణ్, బూత్ అధ్యక్షులు పందిళ్ళ మధు, బిజెవైఎం నాయకులు ఆకుల సృజన్,ఆకుల సాగర్,దండు సాయి,పిట్ల రాజు,పల్ల కొండ శంకర్ లు పాల్గొన్నారు.

## బిక్షపతి ఎంక్లేవ్ లో జనసేన ఇంచార్జి డాక్టర్ మాధవ రెడ్డి పర్యటన



**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 28:** బిక్షపతి ఎంక్లేవ్ కాలనీ లో శుక్రవారం శేరిలింగంపల్లి జన సేన ఇంచార్జి డాక్టర్ మాధవ రెడ్డి పర్యటన సందర్భంగా కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న మురుగు నీటి సమస్యలు, చెత్త మంచినీటి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. మంచినీటి పైపులైన్ లీకేజీ గత రెండు సంవత్సరాలుగా పరిష్కారం లేని సమస్య గా ఉందని ప్రజలు అత్యంత కీలకంగా ఎదుర్కొంటున్న సమస్య మంచినీటి పైపులైన్ లీకేజీ. ప్రధాన చోట్ల పైప్ బ్రేక్ అవడంతో రోజుకు వేల లీటర్ల నీరు మురుగు నీటితో కలిసి పోతుందని స్థానికులు ఇప్పటికే రెండు సంవత్సరాల క్రితం వాటర్ బోర్డుకు ఫిర్యాదు చేసినా ఇప్పటికీ పైపు మార్పు జరగలేదు. ఈ సమస్య ప్రజల ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ప్రమాదం ఉంది.ప్రభుత్వం తక్షణమే స్పందించాలని లేకుంటే జనసేన బలమైన పోరాటం చేస్తుందని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, సంబంధిత అధికారులు తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని మురుగు నీటి సమస్యను నిర్లక్ష్యం చేయడం బాధాకరమని తక్షణ చర్యలు లేకపోతే, జనసేన తీవ్ర నిరసన కార్యక్రమాలకు సిద్ధమవుతుందని "స్థానికులు అనేక మార్లు వాటర్ వర్క్స్ (హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై ) అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర అసంతృప్తి కి కారణమైందని బ్రిడ్జిపై చెత్త, దుర్వాసన, దోమల సమస్య %-% స్ట్రీట్ డాగ్స్ వల్ల రాత్రిళ్లు నడవడం కష్టం గా ఉందని బ్రిడ్జిపై పేరుకు పోయిన చెత్త వల్ల దుర్వాసన, దోమలు, అనేక వ్యాధులు వ్యాపిస్తున్నాయి.జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కరించడంలో విఫలమయ్యారని జనసేన పార్టీ ప్రజల పక్షాన నిలుస్తుందని తెలిపారు . ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే, ప్రజలతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపట్టి, సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో జన సేన శేరిలింగంపల్లి ఇంచార్జి డాక్టర్ కొత్తపల్లి మాధవ రెడ్డి , చందా నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వులిసి శ్రీనివాసరావు, చందా నగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ అడ్డాల ఏడుకొండలు, హఫీజ్ పేట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి నిరంజన్,ఐటీ వింగ్ ప్రదీప్ చౌడిచెట్టి శ్రీనివాసరావు, యానాల సాయి కృష్ణారావు, పంతాల సాయి రంగా, మరియు జన సైనికులు , కాలనీవాసులు పాల్గొన్నారు.